www.dainamicnews.com
శుభోదయ
# డైనమిక్
ప్రజల కోసం - ప్రగతి కోసం
dianamicnews Tv
dianamicnews.epaper.com

విలేకరులు కావలెను
తెలుగు రాష్ట్రాలలో వెలువడుతున్న
డైనమిక్ దినపత్రికలో
అన్ని మండలాల వారీగా
విలేకరులు కావలెను.
డైనమిక్
CELL : 96523 03089

తెలంగాణా- ఏపి | సంపుటి : 1 | సంచిక : 175 | పేజీలు : 4 | ఎడిటర్ : పర్వతం పరమేష్ | సోమవారం 7 సెప్టెంబర్ 2026 | వెల : 4/-

# వాడీవేడిగా అసెంబ్లీ



- నేటి నుంచి అసెంబ్లీ సమావేశాలు
- రాష్ట్ర రాజకీయాల్లో వేడిని రాజేసే అవకాశం!
- సోమవారం నుంచి తెలంగాణ అసెంబ్లీ వర్షాకాల సమావేశాలు ప్రారంభం
- అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిన రాష్ట్ర ప్రభుత్వం
- కీలక అంశాలపై సభలో చర్చ జరిగే అవకాశం

హైదరాబాద్

తెలంగాణ అసెంబ్లీ వర్షాకాల సమావేశాలు నేటి నుంచి ప్రారంభం కానున్నాయి. ఉదయం పది గంటలకు ఉభయసభలు మొదలవుతాయి. ఇప్పటికే సమావేశాల నిర్వహణకు ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. పోలీసు యంత్రాంగంతో పాటు ప్రభుత్వ యంత్రాంగం కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసింది. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా ప్రశాంతంగా జరిగేట్లు చర్యలు తీసుకుంది. ఈసారి సమావేశాలు వాడీవేడిగా జరిగే అవకాశాలు ఉన్నాయి . ప్రజా సమస్యలు, ప్రభుత్వ పథకాల అమలు, రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, ఉద్యోగుల సమస్యలు, సాగునీరు, రైతు సమస్యలు వంటి అంశాలను సభలో ప్రస్తావించేందుకు ప్రతిపక్షాలు - మిగతా3లో

## కుప్పకూలిన హాస్టల్ భవనం

- ఐదుగురు మృతి- శిథిలాల కింద పలువురు-
- అమిత్ షా గోవా పర్యటన రద్దు
- ఢిల్లీ ఆర్‌కేపురంలోని సత్యనికేతన్ ప్రాంతంలో కూలిన హాస్టల్ భవనం
- సహాయ చర్యల్లో పాల్గొన్న పోలీసులు, ఫైర్ సిబ్బంది, డీడీఎంఏ, ఎన్‌డీఆర్ఎఫ్





## ఐరాస వరల్డ్ మ్యాప్‌లో జమ్మూకశ్మీర్, లద్దాఖ్

- భారత్ అధికారిక పటాల ప్రకారమే ఉండాలి
- జమ్మూకశ్మీర్, లద్దాఖ్‌ను భారత అధికారిక పటం ప్రకారమే చూపాలని భారత్ స్పష్టీకరణ
- తప్పుడు లేదా తప్పుదోవ పట్టించే చిత్రణ తమకు ఆమోదయోగ్యం కాదని వెల్లడి

## బీఆర్ఎస్ నాయకత్వం దిశానిర్దేశం కోల్పోయింది



- ధర్నాలు మాని అసెంబ్లీకి రండి.. సమాధానం చెప్పేందుకు మేం సిద్ధం: శ్రీధర్‌బాబు
- ఎన్నికల్లో ఇచ్చిన ప్రతిఒక్క హామీని కాంగ్రెస్ ప్రభుత్వం నిలబెట్టుకుంటోందని వెల్లడి
- బీఆర్ఎస్ పాలనలో ఒక్క కొత్త రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని విమర్శ

## పక్కా ప్లాన్‌తో డ్రగ్స్ నివారణ

- డ్రగ్స్ రహిత భారత్‌తోనే 'వికసిత్ భారత్' కల సాకారం
- 2029 నాటికి దేశాన్ని పూర్తిగా డ్రగ్స్ రహితంగా మార్చడమే లక్ష్యం!
- "2047 నాటికి మాదకద్రవ్యాలు లేని యువశక్తి వికసిత్ భారత్‌ను ముందుకు నడిపించాలనేది ప్రధాని మోదీ లక్ష్యం
- 2029 నాటికి డ్రగ్స్ రహిత భారతదేశమే లక్ష్యం : కేంద్ర హోంమంత్రి అమిత్ షా



## వికసిత్ భారత్ లక్ష్య సాధనకు ఐక్యత అవసరం

- హైదరాబాద్‌లో 'అహింసా స్థూపం'..
- ఆవిష్కరించిన కేంద్రమంత్రి కిషన్ రెడ్డి
- హైదరాబాద్ మియాపూర్‌లో 'అహింసా స్థూపం' ఏర్పాటు
- అహింస బలహీనత కాదని, అదొక గొప్ప బలమని కిషన్ రెడ్డి వ్యాఖ్య
- స్థూపం ఏర్పాటులో చొరవ తీసుకున్న జైన మహిళలను కొనియాడిన కేంద్రమంత్రి
- సాంకేతికతతో పాటు సాంస్కృతిక విలువలను కాపాడుకోవాలని యువతకు హితవు



హైదరాబాద్

కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి ఆదివారం హైదరాబాద్‌లోని మియాపూర్‌లో 'అహింసా స్థూపం' ఆవిష్కరించారు. శాంతి, అహింస అనే గొప్ప సందేశాన్ని సమాజంలో మరింత బలంగా చాటిచెప్పేందుకు ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ, ఇది కేవలం ఒక కట్టడం ఆవిష్కరణ కాదని, శాంతి, అహింస వంటి కాలాతీతమైన సిద్ధాంతాలను పరిరక్షించి, భవిష్యత్ తరాలకు అందించే గొప్ప ప్రయత్నమని స్పష్టం చేశారు. - మిగతా3లో



## విద్యార్థుల గొంతు వినండి

- లేదంటే 'ఛత్రోం కీ గూంజ్' తీవ్రమవుతుంది: రాహుల్
- మహారాష్ట్రలో వేలాది మంది విద్యార్థుల నిరసనలపై రాహుల్ గాంధీ స్పందన
- పేపర్ లీకులు, నిలిచిపోయిన నియామకాలపై ప్రభుత్వాన్ని నిలదీత
- ఎంపీఎస్‌సీ విశ్వసనీయతను దెబ్బతీశారంటూ బీజేపీ ప్రభుత్వంపై ఆరోపణ

# ఉభయసభల్లో ఎండగట్టాలి

- కాంగ్రెస్‌ది థర్డ్ క్లాస్ పాలన
- ప్రభుత్వంపై గట్టిగా పోరాడాలి
- కాంగ్రెస్ వెయ్యి రోజుల పాలన డిజాస్టర్, అట్టర్ ఫ్లాప్
- ఎర్రవల్లిలో మాజీ సీఎం కేసీఆర్ అధ్యక్షతన బీఆర్ఎస్ శాసనసభాపక్ష సమావేశం
- హాజరైన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు
- బీఆర్ఎస్ కార్యాచరణపై ఎమ్మెల్యేలకు కేసీఆర్ దిశానిర్దేశం



హైదరాబాద్

కాంగ్రెస్ వెయ్యి రోజుల పాలన డిజాస్టర్, అట్టర్ ఫ్లాప్ అని మాజీ సీఎం బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ విమర్శించారు. కేసీఆర్ అధ్యక్షతన సిద్దిపేట జిల్లా ఎర్రవల్లిలో ఆ పార్టీ శాసనసభాపక్ష (బీఆర్ఎస్ఎల్పీ) సమావేశం జరిగింది. ఈ సమావేశానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావు, పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు హాజరయ్యారు. అసెంబ్లీ సమావేశాల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై బీఆర్ఎస్ నేతలతో ఆయన చర్చించారు. బీఆర్ఎస్ కార్యాచరణపై ఎమ్మెల్యేలకు కేసీఆర్ దిశానిర్దేశం చేశారు.

కృష్ణా, గోదావరి నదీ జలాల అంశంపై ఉద్ధృతమైన పోరాటం చేయాలని బీఆర్ఎస్ సభ్యులకు కేసీఆర్ సూచించారు. ఉద్దేశపూర్వకంగా రైతులకు సాగునీరు ఇవ్వకుండా ప్రభుత్వం గోస పెడుతోందని, రాజకీయాల కోసం అద్భుతమైన కాళేశ్వరం ప్రాజెక్టును పడావు పెట్టారని విమర్శించారు. ప్రాజెక్టుల పంపులు ఎందుకు ఆన్ చేయడం లేదని ప్రశ్నించారు. కాళేశ్వరం, పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుల దగ్గరకు వెళ్దామని అన్నారు. అసెంబ్లీ, - మిగతా3లో



## ఈ సమస్యల గురించి మాట్లాడరేం!

- అందనంత దూరంలో మీరు
- అందుకే ప్రచారాలు అవసరం
- మోదీపై ఖర్గే విమర్శలు
- ప్రధాని మోదీ 'యాంగ్రీ అంకుల్' వ్యాఖ్యలపై మల్లికార్జున ఖర్గే స్ట్రాంగ్ కౌంటర్

# కుప్పకూలిన హాస్టల్ భవనం

దేశ రాజధానిలో ఘోర విషాదం జరిగింది. దిల్లీ యూనివర్సిటీ సౌత్ క్యాంపస్ సమీపంలోని సత్య నికేతన్‌లో ఐదంతస్తుల భవనం ఒక్కసారిగా కుప్పకూలింది. ఇందులో బాలుర పీజీ వసతి గృహం నిర్వహిస్తున్నారు. ఈ ఘటనలో ఇప్పటి వరకు ఐదుగురు మృతి చెందారు. మరో నలుగురి పరిస్థితి విషమంగా ఉంది. భవన శిథిలాల కింద పలువురు విదార్థులు చిక్కుకున్నట్లు అధికారులు అనుమానిస్తున్నారు. శిథిలాల కింద ఎంతమంది చిక్కుకున్నారు, ప్రమాదానికి గల కారణాలపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం, బేస్‌మెంట్‌తో పాటు ఐదు అంతస్తులు ఉన్న ఈ భవనం సుమారు 50 ఏళ్ల క్రితం నాటిది. ప్రమాదం జరిగిన సమయంలో బేస్‌మెంట్‌లో మరమ్మతు, నిర్మాణ పనులు జరుగుతున్నాయి. ఆదివారం మధ్యాహ్నం సుమారు 1.30 గంటల సమయంలో ఒక్కసారిగా భవనం కుప్పకూలింది. గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలతో బేస్‌మెంట్‌లో నీరు చేరి పునాది బలహీనపడటంతోనే భవనం కూలిపోయి ఉండొచ్చని స్థానికులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. అయితే ప్రమాదానికి కచ్చితమైన కారణం ఇంకా తెలియలేదు. భవనం కూలిన వెంటనే దిల్లీ పోలీసులు, ఎన్‌డీఆర్ఎఫ్, దిల్లీ ఫైర్ సర్వీస్, డీడీఎంఏ బృందాలు ఘటనాస్థలికి చేరుకున్నాయి. అగ్నిమాపక వాహనాలు, క్యాట్స్ అంబులెన్సులను రంగంలోకి దించారు.

రెస్క్యూ బృందాలు శిథిలాలను తొలగిస్తూ బాధితుల కోసం గాలింపు చేపట్టాయి. ఇప్పటివరకు 8 మందిని బయటకు తీసినట్లు పోలీసులు తెలిపారు. వారిలో ఒకరు ఆస్పత్రికి తరలించే సమయానికే మృతి చెందగా, మరొకరు చికిత్స పొందుతూ ప్రాణాలు కోల్పోయారు. మరో నలుగురు ఐదుగురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు అధికారులు వెల్లడించారు. రెస్క్యూ చర్యల్లో గాయపడిన ఓ సిబ్బందికి చికిత్స అందించి డిశ్చార్జి చేశారు. 40 నుంచి 50 మంది వరకు శిథిలాల కింద చిక్కుకుని ఉండొచ్చని వారు అంచనా వేస్తున్నారు. 40 నుంచి 50 మంది వరకు శిథిలాల కింద చిక్కుకుని ఉండొచ్చని వారు అంచనా వేస్తున్నారు.



### విద్యార్థులతో నిండే ప్రాంతం

సత్య నికేతన్ ప్రాంతంలో ఇరుకైన వీధుల వెంట అనేక పీజీ వసతులు, హోటళ్లు, తినుబండారాల దుకాణాలు ఉన్నాయి. దిల్లీ యూనివర్సిటీకి చెందిన పలు కళాశాలలు సమీపంలోనే ఉండటంతో పెద్ద సంఖ్యలో విద్యార్థులు ఇక్కడ నివసిస్తుంటారు. స్థానిక దిల్లీ పోలీసు సిబ్బంది రాజెన్ ఛెత్రి తెలిపిన వివరాల ప్రకారం, కూలిపోయిన భవనంలో సుమారు 15 గదులు ఉండేవి. ఒక్కో గదిలో ఇద్దరు లేదా ముగ్గురు విద్యార్థులు ఉండేవారు. కేరళ, హరియాణా, ఉత్తర్‌ప్రదేశ్ ప్రాంతాలకు చెందిన విద్యార్థులు ఎక్కువగా ఇక్కడ ఉండేవారని తెలిపారు. మోతీలాల్ నెహ్రూ కాలేజ్, ఆత్మారామ్ సనాతన్ ధర్మ కాలేజ్, శ్రీ వెంకటేశ్వర కాలేజీల్లో చదివే విద్యార్థులు ఈ పీజీలో ఉండేవారని, ఒక్కో బెడ్‌కు సుమారు రూ.12 వేల వరకు అద్దె చెల్లించేవారని చెప్పారు.

### ఘటనాస్థలికి సీఎం, ఎల్‌జీ

ప్రమాదం సమాచారం అందుకున్న వెంటనే దిల్లీ ముఖ్యమంత్రి రేఖా గుప్తా, లెఫ్టినెంట్ గవర్నర్ తారన్‌జీత్ సింగ్ సంధు, పోలీస్ కమిషనర్ అనురాగ్ కుమార్, ఎంపీ బాన్సురీ స్వరాజ్ ఘటనాస్థలికి చేరుకున్నారు. సహాయక చర్యలను పరిశీలించి అధికారుల నుంచి వివరాలు తెలుసుకున్నారు. సహాయక చర్యలను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. పక్కనే ఉన్న భవనాన్ని ముందు జాగ్రత్తగా ఖాళీ చేయించినట్లు సీఎం రేఖా గుప్తా తెలిపారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఈ ఘటనపై విచారం వ్యక్తం చేశారు. దిల్లీ సీఎంతో పాటు పోలీస్ కమిషనర్, జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ డైరెక్టర్ జనరల్‌తో మాట్లాడి పరిస్థితిపై వివరాలు తెలుసుకున్నట్లు తెలిపారు. గాయపడిన వారికి అవసరమైన వైద్య సహాయం అందిస్తున్నారని, వారు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నట్లు సామాజిక మాధ్యమంలో పేర్కొన్నారు. అంతేకాకుండా తన గోవా పర్యటనను కూడా రద్దు చేసుకున్నట్లు తెలుస్తోంది.

### భవన యజమాని కోసం గాలింపు

'హాస్టల్ డేజ్' పేరుతో ఈ భవనంలో పీజీ నిర్వహిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. భవనం యజమాని గురుగ్రామ్‌లో ఉంటున్నట్లు వెల్లడించారు. ఘటనపై ఎఫ్ఐఆర్ నమోదు ప్రక్రియ ప్రారంభమైంది. భవనం యజమాని ఆచూకీ కోసం ఏడు నుంచి ఎనిమిది ప్రత్యేక బృందాలు గాలిస్తున్నాయి. నిర్మాణ నాణ్యత, భవనం నిర్వహణ, బేస్‌మెంట్‌లో జరుగుతున్న పనులు తదితర అంశాలపై దర్యాప్తు కొనసాగుతోంది.

### స్పందించిన కాంగ్రెస్

ఈ ఘటనపై కాంగ్రెస్ తీవ్ర విచారం వ్యక్తం చేసింది. మోదీ ప్రభుత్వంపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ విమర్శలు గుప్పించారు. గాయపడిన వారికి తక్షణమే చికిత్స అందేలా చూడాలని కోరారు. ఈ కష్ట సమయంలో బాధితులకు, వారి కుటుంబాలకు అండగా ఉంటారని హామీ ఇచ్చారు. కళాశాలలు, విశ్వవిద్యాయాల్లో మంచి హాస్టళ్లు లేకపోవడంతో విద్యార్థులు ఇలాంటి పరిస్థితుల్లో నివసించాల్సి వస్తోందని అన్నారు. ప్రతివిద్యార్థి ప్రాణం అమూల్యమైనది, రక్షణ కల్పించాలని ఎక్స్?లో పోస్ట్ చేశారు.

# పక్కా ప్లాన్‌తో డ్రగ్స్ నివారణ

డ్రగ్స్ రహిత భారత్‌తోనే 'వికసిత్ భారత్' కల సాకరమవుతుందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా తెలిపారు. 2029 నాటికి దేశాన్ని పూర్తిగా డ్రగ్స్ రహితంగా మార్చేందుకు కేంద్రం స్పష్టమైన రోడ్‌మ్యాప్‌ను సిద్ధం చేసిందని వెల్లడించారు. గోవా పర్యటనలో భాగంగా ఆ రాష్ట్ర సీఎం ప్రమోద్ సావంత్‌తో అమిత్ షా ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మీడియా సమావేశంలో మాట్లాడిన అమిత్ షా, నక్సలిజాన్ని దేశం నుంచి ఏ విధంగా నిర్మూలించామో, అదే రీతిలో మత్తుపదార్థాల ముప్పును కూడా పూర్తిగా తుడిచిపెడతామని ధీమా వ్యక్తం చేశారు. "2047 నాటికి మాదకద్రవ్యాలు లేని యువశక్తి వికసిత్ భారత్‌ను ముందుకు నడిపించాలనేది ప్రధాని మోదీ లక్ష్యం. 2014 కంటే ముందు, నార్కోటిక్స్ (మాదక ద్రవ్యాల)పై పోరాటం చాలా వరకు చిన్న చిన్న విభాగాలుగు, ఒంటరిగానే సాగింది. అప్పట్లో ఏజెన్సీలు చిన్న చిన్న నిందితులను పట్టుకోవడంతోనే సరిపెట్టుకునేవి. కానీ మా ప్రభుత్వం ఈ పోరాటాన్ని జాతీయ భద్రతకు సంబంధించిన అత్యంత ముఖ్యమైన అంశంగా తీసుకుంది" అని అమిత్ షా అన్నారు. 2029 నాటికి మాదకద్రవ్య రహిత భారతే మా లక్ష్యం. అందుకే డ్రగ్స్ అక్రమ రవాణా, నిధుల సమీకరణ నుంచి పునరావాసం వరకు మొత్తం మాదక ద్రవ్యాల నెట్?వర్క్?ను నిర్మూలించడానికి కేంద్రం ఒక పక్కా వ్యూహాన్ని అవలంబిస్తోంది. అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో ప్రత్యేక మాదక ద్రవ్యాల నిరోధక టాస్క్‌ఫోర్స్‌లను (ఏఎన్‌టీఎఫ్) ఏర్పాటు చేశాం. స్థానిక పోలీసులను జాతీయ వ్యూహంతో అనుసంధానించాం. అంతేకాదు మాదక ద్రవ్యాల నియంత్రణ బ్యూరో కేడర్?ను పునర్వ్యవస్థీకరించి, దాని



సిబ్బందిని, కార్యాచరణ సామర్థ్యాలను పెంచడం ద్వారా బలోపేతం చేశామని అమిత్?షా చెప్పారు. "మా ప్రభుత్వం మాదక ద్రవ్యాల నిరోధక ప్రచారం చేస్తుంది. అవగాహన, చికిత్స, కౌన్సిలింగ్, పునరావాసం, జీవనోపాధి అవకాశాలను అనుసంధానిస్తాం. అంతేకాదు డ్రగ్స్?కు బానిసలైన వ్యక్తులకు మద్దతు ఇవ్వడానికి 1933 మానస్ హెల్ప్?లైన్?ను ప్రవేశపెట్టాం. ఈ రాజకీయ సంకల్పం, సమన్వయంతో కూడిన చర్యలతో 2029 నాటికి మాదకద్రవ్య రహిత భారత్?ను సాధించడమే లక్ష్యంగా మోదీ సర్కార్ పనిచేస్తోంది" అని అమిత్? షా స్పష్టం చేశారు.

### మా పాలనలో కశ్మీర్ ప్రశాంతం!

ప్రధాని మోదీ హయాంలో జమ్మూకశ్మీర్ ఉగ్రవాదం తగ్గుముఖం పట్టిందని అమిత్ షా అన్నారు. అందుకే ఇప్పుడు ఆ ప్రాంతం అభివృద్ధి సాధిస్తూ, ప్రగతి పథంలో పయనిస్తోందని అన్నారు. ఆర్టికల్? 370 రద్దు తర్వాత జమ్మూకశ్మీర్‌లో వేర్పాటువాద భావనలు తగ్గాయని ఆయన అన్నారు. దేశ అంతర్గత భద్రతను మరింత మెరుగుపర్చడానికి కేంద్ర ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందని చెప్పారు.

### నక్సలిజం ఇప్పుడు గతమైపోయింది!

ఐదు దశాబ్దాలుగా దేశాన్ని పీడించిన నక్సలిజం ఇప్పుడు గతంగా మారిపోయిందని అమిత్? షా అన్నారు. "తిరుపతి నుంచి పశుపతినాథ్ వరకు 'రెడ్ (మావోయిస్టు) కారిడార్?' నిర్మించాలని కలలు కన్నవారు, నేడు ఆయుధాలు వీడి ప్రధాన స్రవంతిలో చేరారు. ఈశాన్య రాష్ట్రాలు కూడా ఇప్పుడు ప్రశాంతంగా ఉన్నాయి. అక్కడ 11వేల మందికి పైగా యువకులు ఆయుధాలు విడిచిపెట్టారు. మేము కన్సలిజాన్ని పూర్తిగా నిర్మూలించాం. మాదక ద్రవ్యాల ముప్పును కూడా అదే పద్ధతిలో ఎదుర్కొంటాం" అని అమిత్ షా స్పష్టం చేశారు.

### పరారీలో ఉన్న నేరస్తులను వెనక్కి రప్పిస్తాం!

2029 మార్చి నాటికి 100 జాతీయ, అంతర్జాతీయ నెట్?వర్క్?లను ధ్వంసం చేయడం, 100 మంది పరారీలో ఉన్న నేరస్తులను దేశానికి తిరిగి తీసుకురావడమే కేంద్రం లక్ష్యమని అమిత్ షా చెప్పారు. మార్చి 2029 నాటికి 100 జాతీయ మరియు అంతర్జాతీయ నెట్‌వర్క్‌లను ధ్వంసం చేయడం మరియు 100 మంది పరారీలో ఉన్న నేరస్తులను దేశానికి తిరిగి తీసుకురావడం కేంద్రం లక్ష్యమని షా చెప్పారు. విదేశాల్లో దాక్కున్న, పరారీలో ఉన్న నేరస్తులను తిరిగి తీసుకురావడం కోసం తమ ప్రభుత్వం మిషన్?-మోడ్ విధానంతో ముందుకు వెళ్తోందని అన్నారు. 2019 జులై నుంచి 2026 జులై మధ్య కాలంతో 36 దేశాల నుంచి 274 మంది మోస్ట్ వాంటెడ్? నేరస్థులను భారతదేశానికి తిరిగి తీసుకొచ్చినట్లు ఆయన తెలిపారు.

# ఐరాస వరల్డ్ మ్యాప్‌లో జమ్మూకశ్మీర్, లద్దాఖ్

వివిధ దేశాలు, ఖండాల విస్తీర్ణాన్ని మరింత కచ్చితంగా తెలిపేలా ఐక్యరాజ్యసమితి ఆమోదించిన ప్రపంచ పటానికి సంబంధించి భారత్ కీలక స్పష్టీకరణ ఇచ్చింది. సరికొత్త ప్రపంచ పటంలో కేంద్రపాలిత ప్రాంతాలైన జమ్మూకశ్మీర్, లద్దాఖ్?లను భారత అధికారిక మ్యాప్ ప్రకారమే చూపించాలని స్పష్టం చేసింది. దేశ భూభాగాన్ని తప్పుగా లేదా తప్పుదోవ పట్టించేలా చిత్రీకరిస్తే దాన్ని అంగీకరించబోమని విదేశాంగ శాఖ తేల్చిచెప్పింది. విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ ఈ మేరకు ఎక్స్‌లో పోస్ట్ చేశారు. 'జమ్మూకశ్మీర్, లద్దాఖ్ సహా భారత సార్వభౌమ భూభాగాన్ని దేశ అధికార పటం ప్రకారమే చూపాల్సి ఉంటుంది. భారత భూభాగాన్ని తప్పుగా లేదా ప్రజలను తప్పుదోవ పట్టించే విధంగా చిత్రీకరించడం తమకు ఎంతమాత్రం ఆమోదయోగ్యం కాదు. భారత సార్వభౌమత్వం, ప్రాదేశిక సమగ్రతపై దేశ వైఖరి స్పష్టమైనది, స్థిరమైనది. ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీపడేది కాదు. ఖండాల భూభాగాలను వాటి సాపేక్ష పరిమాణాలకు అనుగుణంగా చూపించే ఈక్వల్-ఏరియా మ్యాప్ ప్రొజెక్షన్లను ప్రోత్సహించాలన్న ప్రాథమిక సూత్రానికే మద్దతు ఇచ్చాం. అంతేకానీ ఏదైనా ఒక నిర్దిష్ట ప్రపంచ పటం, ప్రొజెక్షన్ లేదా దేశాల సరిహద్దుల చిత్రణను ఆమోదించినట్లు కాదు. ఈ తీర్మానం ఏదైనా నిర్దిష్ట ప్రపంచ పటాన్ని అధికారికంగా స్వీకరించడం లేదా దానికి ధ్రువీకరణ ఇవ్వడం లేదు. అంతర్జాతీయ సరిహద్దులు, వివాదాస్పద ప్రాంతాలు, ప్రాంతాల పేర్లు వంటి రాజకీయ కార్టోగ్రఫీ అంశాలను కూడా ఇది పరిష్కరించదు' అని రణధీర్? జైస్వాల్ తెలిపారు.

### పటాల రూపకల్పనపై ప్రపంచవ్యాప్తంగా చర్చ

ప్రపంచ పటాల్లో ఖండాల పరిమాణాలు, ఆకృతులను ఎలా చూపించాలన్న అంశంపై కొంతకాలంగా చర్చ జరుగుతోంది. సంప్రదాయ మర్కేటర్ ప్రొజెక్షన్‌లో భూమధ్యరేఖకు దూరంగా ఉన్న ప్రాంతాలు వాస్తవ పరిమాణం కంటే పెద్దవిగా కనిపిస్తాయన్న విమర్శలు ఉన్నాయి. దీనికి ప్రత్యామ్నాయంగా ఖండాల విస్తీర్ణాలను సాపేక్షంగా ఖచ్చితంగా చూపించే ఈక్వల్-ఏరియా ప్రొజెక్షన్లను ప్రోత్సహించాలన్న ఉద్దేశంతో తాజా యూఎన్ తీర్మానం తీసుకొచ్చారు. ఇది సెప్టెంబర్ 4న ఆమోదం పొందింది. కరెక్ట్? ది మ్యాప్? అనే నినాదంతో ఐరాస సర్వసభ్య సమావేశంలో ఆఫ్రికాలోని టోగో దేశం ఈ తీర్మానాన్ని ప్రవేశపెట్టింది. ఈ తీర్మానానికి భారత్?తో సహా 164 దేశాలు మద్దతు తెలిపాయి. అమెరికా ఒక్కటే మాత్రం వ్యతిరేకంగా ఓటు వేసింది. ఎస్టోనియా, జార్జియా, లిథువేనియా, మోల్డోవా, సెర్బియా, ఉక్రెయిన్ ఓటింగ్‌కు దూరంగా ఉన్నాయి. అయితే ఈ కొత్త ప్రపంచ పటంలో భారత్?, ఆఫ్రికాలు ప్రస్తుతానికి కంటే పెద్దగా కనిపించనున్నాయి. అమెరికా కొంత చిన్నదిగా కనిపించనుంది. అయితే దేశాల వాస్తవ సరిహద్దుల్లో ఎటువంటి మార్పులు ఉండవు. 16వ శతాబ్దంలో నౌకాయనం



కోసం రూపొందించిన మర్కేట పటాన్ని ఐరాస తీర్మానం కాలం చెల్లినదిగా ప్రకటించింది. ప్రపంచ పటాన్ని మరింత కచ్చితంగా చూపే కొత్త పటాన్ని ప్రామాణికంగా ప్రకటిస్తూ ఐరాస ప్రవేశపెట్టిన తీర్మానం ఉద్దేశాన్ని మేం స్వాగతిస్తున్నాం అని ఐరాసలో భారత ప్రతినిధి రఘు పురీ పేర్కొన్నారు. తీర్మానంపై ఓటింగ్ సందర్భంగా భారత్ తన వైఖరిని స్పష్టం చేసింది. మరింత కచ్చితమైన, సమతుల్యమైన కార్టోగ్రఫీ విధానాలను ప్రోత్సహించాలన్న తీర్మానం ఉద్దేశాన్ని భారత్ స్వాగతిస్తోందని ఐరాసలోని భారత శాశ్వత మిషన్ ఫస్ట్ సెక్రటరీ రఘు పూరీ తెలిపారు. ప్రపంచ భౌగోళిక స్వరూపాన్ని, వివిధ ప్రాంతాల పరిమాణాలను సమాజాలు ఎలా అర్థం చేసుకుంటాయన్న విషయంలో పటాలకు కీలక పాత్ర ఉందని పేర్కొన్నారు. అందువల్ల ప్రపంచ పటాల్లో భూభాగాల వాస్తవ విస్తీర్ణానికి తగిన ప్రాతినిధ్యం ఉండటం అవసరమని అభిప్రాయపడ్డారు. ఈ తీర్మానికి మద్దతు ఇవ్వడానికి ఈక్వల్ ఎర్త్ ప్రొజెక్షన్?ను సమర్థించినట్లుగా భావించకూడదని తెలిపారు. తీర్మానాన్ని విస్తృతంగా ఈక్వల్ ఏరియా మ్యాప్? ప్రొజెక్షన్స్? వినియోగించడం, వాటిని పరిగణనలోకి తీసుకోవడాన్ని ప్రోత్సహించేదిగా మాత్రమే అర్థం చేసుకోవాలని పేర్కొన్నారు. నిర్దిష్టంగా ఈక్వల్ ఎర్త్ లేదా మరేదైనా ఒకే పట విధానాన్ని ఆమోదిస్తున్నట్లు భావించరాదని స్పష్టం చేశారు.

## గ్రామీణ వైద్యుల అధ్యక్షుడిగా పులి రాంబాబు



**మునగాల,శుభోదయ దైనమిక్** మండల కేంద్రంలోని ది మునగాల పబ్లిక్ స్కూల్ ఆవరణలో ఆదివారం తెలంగాణ ఆర్ఎంపీ/పీఎంపీ గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం నూతన మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా పులి రాంబాబు, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా యార్లగడ్డ బిక్షం, ప్రధాన కార్యదర్శిగా దాచేపల్లి మురళి, గౌరవ అధ్యక్షుడిగా వెలది వెంకటప్పచారిని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా పులి రాంబాబు మాట్లాడుతూ ఆర్ఎంపీలు పరిమితికి మించి వైద్యం చేయకుండా రోగులకు ప్రథమ చికిత్స మాత్రమే అందించాలని సూచించారు. అర్ధాంతరంగా నిలిచిపోయిన పారామెడికల్ శిక్షణ తరగతులను పునఃప్రారంభించి సర్టిఫికెట్లు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా నాయకులు అనంతరపు బ్రహ్మం, పి. లక్ష్మీనరసయ్య, రెహమతుల్లా, బి. డాంగే, పి. రాజేందర్, లక్ష్మణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ముత్యాలమ్మ తల్లికి మంత్రి ఉత్తమ్ ప్రత్యేక పూజలు



**శుభోదయ దైనమిక్ న్యూస్ । హుజూర్‌నగర్** హుజూర్‌నగర్‌లో వైభవంగా కొనసాగుతున్న ముత్యాలమ్మ తల్లి జాతర సందర్భంగా నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అమ్మవారి ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని ప్రార్థించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన ఏర్పాట్లు చేయాలని సూచించారు. మంత్రి వెంట మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు గెల్లి రవి, కౌన్సిలర్ సంపత్ రెడ్డి, తండు ప్రసాద్ తదితరులు ఉన్నారు.

## కోదాడలో ఈ నెల 19న మెగా జాబ్ మేళా



**శుభోదయం దైనమిక్ -- కోదాడ** కోదాడలోని సీసీ రెడ్డి కాన్వెంట్‌లో ఈ నెల 19న నిర్వహించనున్న మెగా జాబ్ మేళా ఏర్పాట్లపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి జిల్లా ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, వివిధ కంపెనీల హెచ్‌ఆర్‌లతో సమీక్షించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి, జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ తదితరులు పాల్గొన్నారు. సుమారు 200 ప్రముఖ కంపెనీలు పాల్గొననున్న నేపథ్యంలో నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మంత్రి పిలుపునిచ్చారు.

## రాంపురం తండా ఫీడర్‌లో బ్లేడ్ లోపం - తప్పిన ప్రమాదం




**శుభోదయ దైనమిక్ న్యూస్ మోతె,** సెప్టెంబర్ 6 లిమండల పరిధిలోని మామిళ్లగూడెం సబ్-స్టేషన్ పరిధిలోని రాంపురం తండా ఫీడర్ ఏబి స్విచ్ లో ఒక బ్లేడ్ ఓపెన్ కాకపోవడంతో ఎల్.సి తీసుకున్నా కరెంట్ సప్లై వచ్చింది. అప్రమత్తమైన సిబ్బంది గమనించడంతో ప్రమాదం తప్పింది. తండాల్లోని ట్రాన్స్‌ఫార్మర్లకు ఏబి స్విచ్‌లు లేకపోవడం, గ్రామంలోని మోతిరామ్ ఇంటి వద్ద ట్రాన్స్‌ఫార్మర్ వల్ల రోడ్డు ప్రమాదాలు జరుగుతుండటంపై గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేశారు. దీన్ని రామాలయం గుడి వద్దకు మార్చాలని, పాడైన బ్లేడ్స్ రిపేర్ అయ్యేవరకు ఎల్.సి ఇవ్వవద్దని కోరారు.
ఈ విషయంపై టీడీపీ మండల అధ్యక్షులు కోడె వాసుదేవరావు, మాజీ ఎంపీటీసీ కవితా మహేందర్ ఏఈ ని చరవాణి ద్వారా మాట్లాడగా సిబ్బంది కొరత వల్లే ఇబ్బందులు అని వారు తెలిపారు. సమస్యను కోదాడ ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్తామని వాసుబాబు తెలిపారు.

## పరామర్శించిన కీసర సంతోష్ రెడ్డి



**శుభోదయ దైనమిక్ న్యూస్ మోతే** సెప్టెంబర్ 6 మోతే మండలం రాయకుంట తండా ( రాందాస్ తండా ) గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అనారోగ్యంతో బాధపడుతున్న దస్రు ని పరమశించిన మోతే మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కీసర సంతోష్ రెడ్డి ఇట్టి కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ భూక్య ఉప్పయ్య గ్రామ నాయకులు మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## రాష్ట్ర సర్పంచుల సదస్సులో సూర్యాపేట జిల్లా ప్రతినిధులు

హైదరాబాద్ గచ్చిబౌలిలో జరిగిన రాష్ట్ర సర్పంచుల సదస్సుకు హాజరు





**శుభోదయ డైనమిక్ న్యూస్ హుజూర్ నగర్** : సెప్టెంబర్ 6: హైదరాబాద్ గచ్చిబౌలిలోని బ్రహ్మకుమారి శాంతి సరోవర్ కన్వెన్షన్ సెంటర్‌లో నిర్వహించిన రాష్ట్ర సర్పంచుల సదస్సులో సూర్యాపేట జిల్లాకు చెందిన సర్పంచుల ఫోరం ప్రతినిధులు పాల్గొన్నారు.
ఈ సదస్సుకు పట్టణ, గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి సీతక్క ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గ్రామీణ అభివృద్ధి శాఖ స్టేట్ కమిషనర్ దివ్య తదితర ఉన్నతాధికారులు కార్యక్రమంలో పాల్గొని గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, సర్పంచులు ఎదుర్కొంటున్న సమస్యలు, స్థానిక సంస్థల బలోపేతం తదితర అంశాలపై చర్చించారు.
సదస్సులో సూర్యాపేట జిల్లా సర్పంచుల ఫోరం అధ్యక్షులు గుండు రామాంజి గౌడ్, గరిడేపల్లి మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు కటికం వేణు, అగ్రహారం సర్పంచ్ ఆకుల కృష్ణ, గాజులమల్కాపురం సర్పంచ్ నాతాల వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.
ఈ సందర్భంగా గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు, గ్రామ పంచాయతీల అభివృద్ధిలో సర్పంచుల పాత్ర, స్థానిక సంస్థలకు మరింత ప్రాధాన్యత కల్పించాల్సిన అంశాలపై ప్రతినిధులు తమ అభిప్రాయాలను వెల్లడించారు.

## లారీని వెనుక నుంచి ఢీకొట్టిన డీసీఎం

శుభోదయ డైనమిక్ న్యూస్ మోతే సెప్టెంబర్ 6

డీసీఎం డ్రైవర్ అక్కడికక్కడే మృతి.



మోతె,:-- సూర్యాపేట-ఖమ్మం జాతీయ రహదారిపై మోతె మండలం రాఘవాపురం ఎక్స్‌రోడ్డు వద్ద ఆదివారం రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. సూర్యాపేట నుంచి ఖమ్మం వైపు వెళ్తున్న లారీని వెనుక నుంచి వస్తున్న డీసీఎం వాహనం ఢీకొట్టింది.
ఈ ప్రమాదంలో డీసీఎం డ్రైవర్ పింటు అక్కడికక్కడే మృతి చెందారు. ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు ఘటనాస్థలికి చేరుకుని పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న మోతె పోలీసులు అక్కడికి చేరుకుని ప్రమాద స్థలాన్ని పరిశీలించారు. ఈ ఘటనపై మోతె ఎస్సై లచ్చిరెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ప్రమాదానికి దారితీసిన కారణాలు, మృతుడికి సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## చందుపట్ల సబ్‌స్టేషన్ ముట్టడి



**చివ్వెంల, శుభోదయ డైనమిక్** చివ్వెంల మండలం బండమీది చందుపట్లలోని విద్యుత్ సబ్‌స్టేషన్‌ను గ్రామీణ పేదల సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ముట్టడించారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా కార్యదర్శి కొనకంచి వీరభద్రయ్య మాట్లాడుతూ రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ ఇస్తామని చెప్పిన ప్రభుత్వం ప్రస్తుతం 5--6 గంటల కరెంట్‌తో సరిపెడుతోందని విమర్శించారు. పంటలు ఎండిపోతున్న నేపథ్యంలో కనీసం ఉదయం 7 నుంచి రాత్రి 7 గంటల వరకు 14 గంటల నాణ్యమైన విద్యుత్ అందించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ధర్నాలు, రాస్తారోకోలు నిర్వహిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సంఘం నాయకులు కోడిబండ్లయ్య, భాషిపంగు సునీల్, ఎడ్ల వెంకన్న, ఉప్పుల మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర సర్పంచుల సదస్సులో సూర్యాపేట జిల్లా ప్రతినిధులు

హైదరాబాద్ గచ్చిబౌలిలో జరిగిన రాష్ట్ర సర్పంచుల సదస్సుకు హాజరు



**శుభోదయ డైనమిక్ న్యూస్ హుజూర్ నగర్** : సెప్టెంబర్ 6: హైదరాబాద్ గచ్చిబౌలిలోని బ్రహ్మకుమారి శాంతి సరోవర్ కన్వెన్షన్ సెంటర్‌లో నిర్వహించిన రాష్ట్ర సర్పంచుల సదస్సులో సూర్యాపేట జిల్లాకు చెందిన సర్పంచుల ఫోరం ప్రతినిధులు పాల్గొన్నారు.
ఈ సదస్సుకు పట్టణ, గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి సీతక్క ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గ్రామీణ అభివృద్ధి శాఖ స్టేట్ కమిషనర్ దివ్య తదితర ఉన్నతాధికారులు కార్యక్రమంలో పాల్గొని గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, సర్పంచులు ఎదుర్కొంటున్న సమస్యలు, స్థానిక సంస్థల బలోపేతం తదితర అంశాలపై చర్చించారు.
సదస్సులో సూర్యాపేట జిల్లా సర్పంచుల ఫోరం అధ్యక్షులు గుండు రామాంజి గౌడ్, గరిడేపల్లి మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు కటికం వేణు, అగ్రహారం సర్పంచ్ ఆకుల కృష్ణ, గాజులమల్కాపురం సర్పంచ్ నాతాల వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.
ఈ సందర్భంగా గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు, గ్రామ పంచాయతీల అభివృద్ధిలో సర్పంచుల పాత్ర, స్థానిక సంస్థలకు మరింత ప్రాధాన్యత కల్పించాల్సిన అంశాలపై ప్రతినిధులు తమ అభిప్రాయాలను వెల్లడించారు.

## మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి ఘన సన్మానం



**నడిగూడెం, శుభోదయ డైనమిక్ వార్త** రాష్ట్ర భారీ నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డిని కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ వేపూరి తిరుపతమ్మ సుధీర్ ఘనంగా సన్మానించారు. ఆదివారం మునగాల మండలం కృష్ణానగర్ నుంచి నడిగూడెం--రామాపురం మీదుగా జరుగుతున్న =9 లిఫ్ట్ ఇరిగేషన్ పనులను పరిశీలించేందుకు వచ్చిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి గజమాలతో స్వాగతం పలికి సన్మానించారు. ఈ సందర్భంగా వేపూరి తిరుపతమ్మ సుధీర్ మాట్లాడుతూ.. ప్రజా సంక్షేమం, రైతులు, విద్యార్థుల అభివృద్ధి కోసం మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి నిరంతరం కృషి చేస్తున్నారని కొనియాడారు. నియోజకవర్గ అభివృద్ధికి సాగునీటి ప్రాజెక్టులు, రోడ్లు, విద్యా, వైద్య రంగాల్లో అనేక కార్యక్రమాలు చేపడుతున్నారని పేర్కొన్నారు.


## గ్రామ దేవత ముత్యాలమ్మ తల్లి బోనాల పండుగ వేడుకల్లో పాల్గొన్న కీసర సంతోష్ రెడ్డి




**శుభోదయ డైనమిక్ న్యూస్ మోతే సెప్టెంబర్ 6 మోతే** మండలం రావి పహాడ్ గ్రామంలో గ్రామ దేవత ముత్యాలమ్మ తల్లి బోనాల పండుగ వేడుకల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కీసర సంతోష్ రెడ్డి మాజీ జడ్పిటిసి పందిళ్ళపల్లిపుల్లారావు. ఈ యొక్క కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కోట మధుసూదన్ రెడ్డి. కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## కనకదుర్గ అమ్మవారి భూమిని కాపాడాలి

పాసుబుక్ ఉంది.. ఆధారమైన రెవెన్యూ రికార్డులు ఎక్కడ?







**శుభోదయ డైనమిక్ న్యూస్**, హుజూర్‌నగర్‌దహుజూర్‌నగర్ పట్టణంలోని శ్రీ కనకదుర్గ అమ్మవారి భూమికి సంబంధించిన పాసుబుక్‌ల వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను ప్రజల ముందుంచాలని భక్తులు, ప్రజలు కోరుతున్నారు. సీరియల్ నంబర్లు 458, 562 పాసుబుక్‌లలో కల్వకొలను వెంకట సత్యనారాయణ వర ప్రసాద్ పేరుతో నమోదు ఉన్నట్లు చెబుతున్న నేపథ్యంలో, అవి ఏ తేదీన, ఏ రెవెన్యూ రికార్డుల ఆధారంగా జారీ అయ్యాయో అధికారులు స్పష్టం చేయాలని డిమాండ్ చేస్తున్నారు. 1-బి, పహాణి/అడంగల్, మ్యూటేషన్, పాత హక్కు పత్రాలను పరిశీలించి నిజానిజాలు తేల్చాలని కోరుతున్నారు. ఒక్క పాసుబుక్‌తో కాకుండా దానికి ఆధారమైన మూల రికార్డులను కూడా బహిర్గతం చేయాలని భక్తులు విజ్ఞప్తి చేస్తున్నారు. అమ్మవారి భూమి ప్రజల విశ్వాసానికి సంబంధించినది కావడంతో పారదర్శక విచారణ జరిపి నిజాలను వెలుగులోకి తీసుకురావాలని ప్రజలు కోరుతున్నారు.

## ఘనంగా సంక్రాంతి కరుణాకర్--రాధిక 25వ వివాహ వార్షికోత్సవ వేడుకలు



**కోదాడ, శుభోదయ డైనమిక్ వార్త** కోదాడ పట్టణానికి చెందిన సంక్రాంతి కరుణాకర్--రాధిక దంపతుల 25వ వివాహ వార్షికోత్సవ వేడుకలు, వారి కుమార్తె భవిత జన్మదిన వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. కోదాడ పట్టణ పరిధిలోని శ్రీరస్తు కళ్యాణ మండపంలో కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, ఆత్మీయుల సమక్షంలో వేడుకలు ఆనందోత్సాహాల మధ్య జరిగాయి. ఈ కార్యక్రమానికి కోదాడ మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ హాజరై సంక్రాంతి కరుణాకర్--రాధిక దంపతులకు 25వ వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అలాగే భవితకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి, ఆమె భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు పాల్గొని దంపతులకు మరియు భవితకు శుభాకాంక్షలు తెలిపారు.

## రూ.50 కోట్లతో నిర్మిస్తున్న జవహర్ నవోదయ విద్యాలయం పనుల పరిశీలన



**కోదాడ, శుభోదయ డైనమిక్ న్యూస్** కోదాడ పట్టణంలోని బాలాజీనగర్‌లో సుమారు రూ. 50 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న జవహర్ నవోదయ విద్యాలయం నిర్మాణ పనులను రాష్ట్ర మంత్రి కెప్టెన్ నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా నిర్మాణ పనుల పురోగతిని సంబంధిత అధికారులను, కాంట్రాక్టర్లను అడిగి తెలుసుకున్న మంత్రి.. పనుల నాణ్యత, వేగం, మౌలిక వసతుల కల్పనపై సమీక్ష నిర్వహించారు. విద్యార్థులకు అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉండేలా నిర్మాణ పనులను నాణ్యతా ప్రమాణాలతో, నిర్ణీత గడువులో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి, జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, ఎస్పీ నర్సింహా, సీఈ నాగభూషణంతో పాటు ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## చెన్నైపాలెంలో ఘనంగా ముత్యాలమ్మ పండుగ జాతర



**మఠంపల్లి, శుభోదయ డైనమిక్** సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలం ఉమ్మడి చెన్నైపాలెం గ్రామపంచాయతీ పరిధిలో ముత్యాలమ్మ పండుగ జాతరను గ్రామ ప్రజలు ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచులు భూక్య రవీంద్ర నాయక్, మాలోతు జ్యోతి శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ చీఫ్ విప్ ధీరావత్ భారతి రాగ్యా నాయక్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు, మాజీ జెడ్పీటీసీ భూక్య నీల మంజు నాయక్ ముఖ్య అతిథులుగా హాజరై పండుగ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. ముత్యాలమ్మ పండుగ గ్రామీణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. ప్రజలంతా ఐక్యంగా పండుగను నిర్వహించుకోవడం ద్వారా గ్రామంలో సోదరభావం, ఆత్మీయత మరింత బలపడుతుందని పేర్కొన్నారు. గ్రామ ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని అమ్మవారిని ప్రార్థించారు. సంప్రదాయాలను కాపాడుకుంటూ, ఐక్యతను చాటుతూ అభివృద్ధి పథంలో ఉమ్మడి చెన్నైపాలెం గ్రామం ముందుకు సాగాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ముత్యాలమ్మ పండుగలో ప్రత్యేక పూజలు చేసిన పిల్లుట్ల రఘు



**హుజూర్‌నగర్, శుభోదయ డైనమిక్** హుజూర్‌నగర్ పట్టణంలో వైభవంగా జరుగుతున్న ముత్యాలమ్మ పండుగ ఉత్సవాల్లో బీఆర్ఎస్ నియోజకవర్గ నాయకులు పిల్లుట్ల రఘు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. చీర, సారె, పూలు, పండ్లు, నైవేద్యాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా రఘు మాట్లాడుతూ హుజూర్‌నగర్ నియోజకవర్గ ప్రజలు ఆయురారోగ్యాలతో, పాడిపంటలతో, సుఖసంతోషాలతో సుభిక్షంగా ఉండాలని ముత్యాలమ్మ తల్లిని ప్రార్థించినట్లు తెలిపారు. ముత్యాలమ్మ జాతరకు రాష్ట్రస్థాయి గుర్తింపు తీసుకురావడానికి కృషి చేస్తానన్నారు. అంతకుముందు పొట్టి శ్రీరాములు సెంటర్ నుంచి డప్పు కళాకారుల కోలాహలం నడుమ భారీ జనసందోహంతో రఘును ఆలయం వరకు తీసుకువచ్చారు. అనంతరం ఆలయ పూజారులు, నిర్వాహకులు ఆయనను శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కౌన్సిలర్లు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మైనర్ బాలికపై అత్యాచారం.. ఇద్దరు యువకులు అరెస్ట్

పోక్సో చట్టం కింద కేసు నమోదు.. రిమాండ్‌కు తరలింపు



**హుజూర్‌నగర్, సెప్టెంబర్ 6:** హుజూర్‌నగర్ మండల పరిధిలోని ఓ గ్రామంలో మైనర్ బాలికపై అత్యాచారానికి పాల్పడిన ఘటనలో ఇద్దరు 19 ఏళ్ల యువకులను పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు హుజూర్‌నగర్ సీఐ చరమంద రాజు తెలిపారు. ఆదివారం ఈ కేసుకు సంబంధించిన వివరాలను సీఐ వెల్లడించారు. బాలికపై అత్యాచారానికి పాల్పడినట్లు ఫిర్యాదు అందడంతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. నిందితులను అదుపులోకి తీసుకుని విచారించిన అనంతరం అరెస్ట్ చేసి, పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి న్యాయస్థానంలో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. మైనర్ బాలికలు, మహిళల భద్రతకు పోలీసులు అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నారని సీఐ పేర్కొన్నారు. మహిళలు, బాలికల పట్ల అసాంఘిక చర్యలకు పాల్పడే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. బాలికలు, మహిళలకు ఎలాంటి ఇబ్బంది ఎదురైనా వెంటనే పోలీసులను సంప్రదించాలని సూచించారు.

## కనీస వేతన బోర్డు నుంచి మినహాయించడం దుర్మార్గం



**శుభోదయ డైనమిక్,నల్లగొండ** బ్యూరో కేంద్ర కనీస వేతన సలహా బోర్డు పునర్వ్యవస్థీకరణలో ,జలకు ప్రాతినిధ్యం కల్పించకపోవడాన్ని జిల్లా ఉపాధ్యక్షులు దండెంపల్లి సత్తయ్య, పట్టణ కన్వీనర్ అవుట రవీందర్ తీవ్రంగా ఖండించారు.ఆదివారం నెహ్రూగంజ్ హమాలీ కార్యాలయం వద్ద నల్లజెండాలతో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కార్మికుల కనీస వేతనాలపై నిర్ణయాలు తీసుకునే బోర్డులో ప్రధాన కార్మిక సంఘాలకు ప్రాతినిధ్యం లేకపోవడం అప్రజాస్వామిక చర్య అన్నారు. కేంద్ర ప్రభుత్వం నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకుని అన్ని కార్మిక సంఘాలకు ప్రాతినిధ్యం కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు అద్దంకి నరసింహ, హమాలీ యూనియన్ నాయకులు ఆవురేశు మారయ్య, కాడింగ్ రవి, బోడ బక్కయ్య, అశోక్, నరసింహ, కృష్ణయ్య, శంకర్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## 24 గంటల విద్యుత్ కోసం బీఆర్ఎస్ ధర్నా



**నేరేడుచర్ల, శుభోదయ డైనమిక్** రైతులకు కోతలు లేని 24 గంటల విద్యుత్ అందించాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ పార్టీ సమరభేరి కార్యక్రమంలో భాగంగా దర్శించర్ల సబ్‌స్టేషన్ వద్ద నేరేడుచర్ల బీఆర్ఎస్ మండల, పట్టణ నాయకులు ధర్నా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షుడు అరిబండి సురేష్‌బాబు, డీసీసీబీ మాజీ డైరెక్టర్ దొండపాటి అప్పిరెడ్డి, మాజీ ఎంపీపీ చెన్నబోయిన సైదులు, మాజీ జడ్పీటీసీ అన్నపురెడ్డి నారాయణరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ చందమల్ల జయబాబు, యల్లబోయిన లింగయ్య యాదవ్, నాగండ్ల శ్రీధర్, ఇంజమూరి యశోద రాములు, వస్కుల సుదర్శన్, ఇనుపాల పిచ్చిరెడ్డి, గుర్రం మార్కండేయ, పల్లెపంగు నాగరాజు, దర్శించర్ల బీఆర్ఎస్ నాయకులు పార్ధనబోయిన నాగరాజు, పత్తేపురం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## చిల్లపల్లిలో ఎంఎస్పీ నూతన గ్రామ కమిటీ ఎన్నిక




**నేరేడుచర్ల,శుభోదయ డైనమిక్** మండలంలోని చిల్లపల్లి గ్రామంలో నవ సమాజ నిర్మాత పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు ఎంఎస్పీ నూతన గ్రామ కమిటీ ఎన్నిక సమావేశం నిర్వహించారు. మండల ఎంఆర్పీఎస్ అధ్యక్షులు యడవల్లి అరుణ్ మాదిగ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎస్సీ వర్గీకరణతో దళిత సమాజంలో ఏళ్లుగా పేరుకుపోయిన అసమానతలు తొలగే అవకాశం ఏర్పడిందన్నారు. వర్గీకరణతో మాల, మాదిగ తదితర ఎస్సీ ఉపకులాలకు విద్య, ఉద్యోగ రంగాల్లో సముచిత అవకాశాలు లభిస్తాయని పేర్కొన్నారు.ఈ సమావేశంలో ఎంఎస్పీ గ్రామ శాఖ అధ్యక్షులు మాతంగి బిక్షం మాదిగ, కడప ప్రసాద్ మాదిగ, పాతకోటి గంగరాజు మాదిగ, పరంగి మైసయ్య మాదిగ, నన్నెపంగా బంగారు మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ మండపాలకు పోలీసుల అనుమతి తప్పనిసరి

**సూర్యాపేట బ్యూరో, శుభోదయ డైనమిక్** వినాయక చవితి ఉత్సవాలను ప్రశాంతంగా, సురక్షితంగా నిర్వహించాలని సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ సూచించారు. గణేష్ మండపాల ఏర్పాటుకు ముందుగా పోలీసుల అనుమతి తీసుకోవడంతో పాటు పూర్తి సమాచారం అందించాలని కోరారు.రోడ్లపై మండపాలు ఏర్పాటు చేయవద్దని, వాహనాల రాకపోకలు, అత్యవసర సేవలకు ఆటంకం కలగకుండా మండపాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. మండపాల వివరాలు పోలీసుల వద్ద నమోదు చేస్తే భద్రతా చర్యలు, పెట్రోలింగ్ ఏర్పాటు చేస్తామని తెలిపారు.నిమజ్జనం సమయంలో పోలీసుల సూచనలు, మార్గదర్శకాలను పాటిస్తూ ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా నిర్వహించాలని ఎస్పీ కోరారు. "మీ భద్రత--మా బాధ్యత.. పోలీసులతో సహకరించి సురక్షితంగా గణేష్ ఉత్సవాలు జరుపుకోండి" అని ఆయన అన్నారు.

## ?15 వేల కోట్ల ఫీజు బకాయిలు.. 40 లక్షల మంది విద్యార్థుల భవిత అగమ్యగోచరం




**కోదాడ, శుభోదయ డైనమిక్ వార్త,** కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ బీజేపీ ఆధ్వర్యంలో చేపడుతున్న 'ఫీజుల బకాయి--బీజేపీ లడాయి' మహాధర్నాకు పెద్ద ఎత్తున తరలిరావాలని జిల్లా యువ మోర్చా నాయకులు రౌతు కళ్యాణ్ పిలుపునిచ్చారు.రాష్ట్రంలో సుమారు ?15 వేల కోట్ల ఫీజు బకాయిలతో 40 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందని అన్నారు. రేవంత్ సర్కార్‌ను నిలదీసేందుకు సెప్టెంబర్ 7న ఉదయం 11 గంటలకు ఇందిరా పార్క్ వద్ద జరిగే మహాధర్నాకు విద్యార్థులు, యువత తరలిరావాలని కోరారు.

## గంగమ్మ కుటుంబానికి బీఆర్ఎస్ ఆర్థిక సాయం



**జగదేవ్‌పూర్, శుభోదయ డైనమిక్** సిద్దిపేట జిల్లా జగదేవ్‌పూర్ మండలం పలుగుగడ్డ గ్రామానికి చెందిన చెక్కల గంగమ్మ అనారోగ్యంతో మృతి చెందడంతో ఆమె కుటుంబాన్ని బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు పిట్టల అంజయ్య ఆధ్వర్యంలో పార్టీ నాయకులు పరామర్శించారు. కుటుంబానికి రూ.5 వేల ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శ్రీపతి రాజేశ్వరి రవి, లింగాల కనకయ్య, చెక్కల క్రిష్ణ, నర్రా కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

## రాఘవపురం. రాఘవపురం ఎక్స్ రోడ్డు బొడ్రాయి. కోట మైసమ్మ తల్లికి పూజలు నిర్వహించారు



**మోతే మండలం రాఘవపురం.** రాఘవపురం ఎక్స్ రోడ్డు గ్రామ ప్రజలు ముత్యాలమ్మ పండగ సందర్భంగా ముందస్తుగా బొడ్రాయికి కోట మైసమ్మ తల్లికి పూజలు నిర్వహించడం జరిగినది ఈ యొక్క కార్యక్రమంలో రాఘవపురం సర్పంచ్ మద్ది మంజుల భాస్కర్ రెడ్డి. రాఘవపురం ఎక్స్ రోడ్ సర్పంచ్ కోల లింగయ్య గౌడ్. ఉప సర్పంచ్ మండవ గోపయ్య గౌడ్. కట్ట వీరారెడ్డి. కట్ట మల్లారెడ్డి. కట్ట వెంకటరెడ్డి. వార్డు మెంబర్లు బత్తిని రాములు. మోతేమండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మండవ శ్రీనివాస్ గౌడ్ రాఘవపురం ఎక్స్ రోడ్డు గ్రామ శాఖ అధ్యక్షులు కారింగులలింగమూర్తి గౌడ్. కట్టమధుసూదన్ రెడ్డి. కట్ట విజయ్ రెడ్డి.జలగం తిరుపతయ్య. మేకల భిక్షం. గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## నేరేడుచర్లలో రూ.15 కోట్లతో అభివృద్ధి పనులు



**నేరేడుచర్ల, శుభోదయ డైనమిక్** నేరేడుచర్ల పురపాలక సంఘం పరిధిలో ౹ఖఖీ×ఱజ నిధులు రూ.15 కోట్లతో చేపడుతున్న వివిధ అభివృద్ధి పనులను పురపాలక సంఘం చైర్మన్ కొణతం వెంకటరెడ్డి, కమిషనర్ చెన్నబోయిన నాగరాజు పరిశీలించారు.పట్టణంలో కొనసాగుతున్న పనుల పురోగతిని వారు క్షేత్రస్థాయిలో పరిశీలించి, పనుల నాణ్యతపై అధికారులతో వివరాలు తెలుసుకున్నారు. నిర్ణీత ప్రమాణాల ప్రకారం పనులను నాణ్యతతో, వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. అభివృద్ధి పనుల ద్వారా పట్టణ ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు అందుబాటులోకి వచ్చేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.

## నీలమ్మకు బీఆర్ఎస్ నాయకుల నివాళి



**నేరేడుచర్ల,శుభోదయ డైనమిక్** అంజలి స్కూల్ అధినేత, సాక్షి పత్రికా విలేకరి అలక సైదిరెడ్డి మాతృమూర్తి అలక నీలమ్మ చిత్రపటానికి బీఆర్ఎస్ నేరేడుచర్ల మండల, పట్టణ నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చెన్నబోయిన సైదులు, మాజీ జడ్పీటీసీ అన్నపురెడ్డి నారాయణరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ చందమల్ల జయబాబు, మాజీ డీసీసీబీ డైరెక్టర్ దొండపాటి అప్పిరెడ్డి, అరిబండి సురేష్‌బాబు, యల్లబోయిన లింగయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ యువ వికాసం ఎక్కడ? నిరుద్యోగ భృతి ఏమైంది?




**నేరేడుచర్ల,శుభోదయ డైనమిక్** నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కల్పిస్తామని ప్రకటించిన రాజీవ్ యువ వికాసం పథకం ఏమైందని ఏఐవైఎఫ్ సూర్యాపేట జిల్లా మాజీ అధ్యక్షుడు చిలక రాజు శ్రీను రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. నేరేడుచర్లలో ఏఐవైఎఫ్ రాష్ట్ర మహాసభల గోడపత్రికలను విడుదల చేసిన అనంతరం ఆయన మాట్లాడారు. ఎన్నికల హామీల్లో భాగంగా ప్రకటించిన నిరుద్యోగ భృతి, పెన్షన్లు, బీసీ డిక్లరేషన్ హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ నెల 8, 9, 10 తేదీల్లో యాదగిరిగుట్టలో జరిగే ఏఐవైఎఫ్ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఊట్కూరు బాలాజీ, నన్నెపంగు సాత్విక్, గంధ్ర సైదులు, అమరారం హర్షిత్, దుగ్గి కార్తీక్, బత్తిని వివేక్, అజ్మీత్ తదితరులు పాల్గొన్నారు.

## లారీని వెనుక నుంచి ఢీకొట్టిన డీసీఎం

శుభోదయ డైనమిక్ న్యూస్ మోతే సెప్టెంబర్ 6

డీసీఎం డ్రైవర్ అక్కడికక్కడే మృతి.



**మోతె,:-- సూర్యాపేట**-ఖమ్మం జాతీయ రహదారిపై మోతె మండలం రాఘవాపురం ఎక్స్‌రోడ్డు వద్ద ఆదివారం రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. సూర్యాపేట నుంచి ఖమ్మం వైపు వెళ్తున్న లారీని వెనుక నుంచి వస్తున్న డీసీఎం వాహనం ఢీకొట్టింది.
ఈ ప్రమాదంలో డీసీఎం డ్రైవర్ పింటు అక్కడికక్కడే మృతి చెందారు. ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు ఘటనాస్థలికి చేరుకుని పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న మోతె పోలీసులు అక్కడికి చేరుకుని ప్రమాద స్థలాన్ని పరిశీలించారు.దఈ ఘటనపై మోతె ఎస్సై లచ్చిరెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ప్రమాదానికి దారితీసిన కారణాలు, మృతుడికి సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## చందుపట్ల సబ్‌స్టేషన్ ముట్టడి



**చివ్వెంల, శుభోదయ డైనమిక్** చివ్వెంల మండలం బండమీది చందుపట్లలోని విద్యుత్ సబ్‌స్టేషన్‌ను గ్రామీణ పేదల సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ముట్టడించారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా కార్యదర్శి కొనకంచి వీరభద్రయ్య మాట్లాడుతూ రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ ఇస్తామని చెప్పిన ప్రభుత్వం ప్రస్తుతం 5--6 గంటల కరెంట్‌తో సరిపెడుతోందని విమర్శించారు. పంటలు ఎండిపోతున్న నేపథ్యంలో కనీసం ఉదయం 7 నుంచి రాత్రి 7 గంటల వరకు 14 గంటల నాణ్యమైన విద్యుత్ అందించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ధర్నాలు, రాస్తారోకోలు నిర్వహిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సంఘం నాయకులు కోడిబండ్లయ్య, భాషిపంగు సునీల్, ఎడ్ల వెంకన్న, ఉప్పుల మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఏఐటీయూసీ రాష్ట్ర మహాసభలకు కార్మిక శ్రేణులు



**హుజూర్‌నగర్,శుభోదయ డైనమిక్** కరీంనగర్‌లో ఈనెల 6, 7, 8 తేదీల్లో జరుగుతున్న ఏఐటీయూసీ నాలుగో రాష్ట్ర మహాసభలకు హుజూర్‌నగర్ నియోజకవర్గం నుంచి కార్మిక శ్రేణులు భారీగా తరలివెళ్లాయి. ర్యాలీని సీపీఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు యల్లావుల రాములు జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు జడ శ్రీనివాస్ మాట్లాడుతూ కార్మిక హక్కుల పరిరక్షణకు ఐక్య పోరాటాలు చేపట్టాలని అన్నారు. కనీస వేతనం రూ.26 వేలు చెల్లించాలని, కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ వ్యవస్థలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు త్రిపుర సుధాకర్‌రెడ్డి, యడవల్లి వెంకటేశ్వర్లు, ముత్యాల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## ముత్యాలమ్మ జాతరకు పోటెత్తిన భక్తజనం

భారీ క్యూ లైన్లు.. సామాన్య భక్తులకు ప్రాధాన్యత ఇవ్వాలని విజ్ఞప్తి



**శుభోదయ డైనమిక్ న్యూస్,** హుజూర్‌నగర్ హుజూర్‌నగర్‌లో ముత్యాలమ్మ జాతర ఆదివారం వైభవంగా కొనసాగింది. పట్టణం, పరిసర ప్రాంతాల నుంచి వేలాది మంది భక్తులు తరలిరావడంతో ఆలయ పరిసరాలు కిటకిటలాడాయి. అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.దర్శనం కోసం భారీ క్యూ లైన్లు ఏర్పడటంతో భక్తులు గంటల తరబడి వేచి ఉండాల్సి వచ్చింది. వీఐపీ దర్శనాల వల్ల సామాన్య భక్తులకు ఇబ్బందులు కలగకుండా చూడాలని వారు కోరారు. బోనాలు సమర్పించే మహిళలకు ప్రత్యేక క్యూ లైన్ ఏర్పాటు చేయాలని, తాగునీరు, నీడ, వైద్య సదుపాయాలు, పారిశుద్ధ్యం వంటి కనీస వసతులు మెరుగుపరచాలని విజ్ఞప్తి చేశారు.రానున్న ముత్యాలమ్మ జాతరను దృష్టిలో ఉంచుకుని ముందస్తు ప్రణాళికతో పటిష్ట ఏర్పాట్లు చేసి, సామాన్య భక్తుల సౌకర్యానికే ప్రాధాన్యత ఇవ్వాలని భక్తులు కోరుతున్నారు.

EDITOR & PUBLISHER : PARVATHAM PARAMESH, PLACE OF PUBLICATION : 4-68, LAL LAXMI PURAM, KALLURU, MEDARAM NEREDCHARLA RAOD, SURYAPET,TELANGANA - 508218.
PRINTER : LAXMI NARAYANA KARNATI, RATNA GRAPHICS, PRINTING PRESS (NAME & ADDRESS) 2-3-703/7, THIRUMALA NAGAR COLONY, OPPOSITE POLICE LINE, AMBERPET, HYDERABAD, TELANGANA - 500013. TGTEL/26/A2416, SHUBODHAYA DYNAMIC VAARTA